క్లుప్తంగా

విరాళం అందజేత



కొత్తకోట: పట్టణ శివారులో నూతనంగా నిర్మిస్తున్న భూతనాథ అయ్యప్ప దేవాలయ అభివృద్ధి కోసం పట్టణ కేంద్రానికి చెందిన అయ్యప్ప భక్తుడు పోతులపల్లి సత్యంసాగర్ రూ.30వేలు విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. అయ్యప్ప ఆలయ నిర్మాణంలో ప్రతి భక్తుడు భాగస్వాములు కావాలని అయ్యప్ప సేవాసమితి మండల అధ్యక్షుడు దూపం నాగరాజు కోరారు. కార్యక్రమంలో కృష్ణయ్యాచారి, సురేష్‌కుమార్, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

వీపనగండ్ల ఎస్‌ఐగా రవిప్రకాశ్



వనపర్తి: వీపనగండ్ల పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా రవిప్రకాశ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. పాన్‌గల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐగా పనిచేస్తున్న ఈయనను వీపనగండ్ల ఎస్‌ఐగా బదిలీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న రామన్‌గౌడ్ నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సహకరించాలని నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్‌ఐ రవిప్రకాశ్ కోరారు.

కాడిపీర్ల ఊరేగింపు



వనపర్తి: మొహర్రం పండగ ముగిసిన తరువాత సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే కొడి పీర్ల ఊరేగింపు కార్యక్రమం వీపనగండ్ల మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. గ్రామంలోని పురవీధుల గుండా కొడి పీర్ల ఊరేగింపులో పలువురు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పాములు పర్యావరణ హితం

పెబ్బేర్ రూరల్: వనపర్తి మండలంలోని రాజపేటలో జెర్రిపోతు పాము ఉందని యువకుల సమాచారం మేరకు శనివారం సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణ సాగర్ అక్కడికి వెళ్లి బొరియలో ఉన్న పామును పట్టుకున్నారు. పాము పరిశీలించగా.. దాని పొట్ట భాగం లావుగా ఉండటంతో అనుమానం వచ్చి పామును బాక్స్‌లో భద్రపరిచారు. దానిని ఆదివారం ఉదయం చూడగా 10 గుడ్లు పెట్టిందన్నారు. ఒక గుంత తీసి ఆ గుడ్లను అందులో పొదగవేసి పామును అక్కడే గుడ్ల మీద ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సాగర్ సొసైటీ సభ్యులు అవినాష్‌సాగర్, గోపాల్, సాయి, నరేందర్ పాల్గొన్నారు.

స్నేహితుల దినోత్సవం



ఆత్మకూర్: స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆత్మకూర్‌లో 19990–2000 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థినులు సంబురాలు జరుపుకొన్నారు. 23 ఏళ్ల క్రితం పదో తరగతి పూర్తి చేసుకున్న సందర్భంగా ఆనాటి మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు, తమ మిత్రుల్లో ఆపదలో ఉన్న వారిని ఆర్థికంగా ఆదుకుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలో నాగవేణి, గౌసియాబేగం, శ్రీలత, సుశీల, మునీంద్ర, మంజుల, బాలమణి, రేణుక, పుష్పలత తదితరులు ఉన్నారు.

తాగునీటి పైపుల మరమ్మతు వేగవంతం



అమరచింత: పట్టణంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో తాగునీటి పైపుల పునఃనిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ తెలిపారు. పాఠశాల మైదానంలో కొత్తగా డైనింగ్ హాలు నిర్మాణ సమయంలో పాఠశాల విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పైప్‌లైన్ పగిలిపోవడంతో నీటి కొరత ఏర్పడకుండా వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. పట్టణంలో తాగునీటి వసతుల కోసం ఎప్పటికప్పుడు తాగునీటి పైప్‌లైన్ల మరమ్మతు పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూర్: రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా మద్యనిషేధ, ఆబ్కారీ శాఖ ఆదేశానుసారంగా 2023–2025 సంవత్సరాలకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆత్మకూర్ ఎక్సైజ్ ఎస్‌ఐ వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆత్మకూర్‌లో మూడు, మదనాపురంలో ఒకటి, అమరచింతలో ఒకటి మొత్తం ఐదు మద్యం దుకాణాలు కేటాయించారని తెలిపారు.



పాన్‌గల్‌లో..



అమరచింతలో..



వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో..

ప్రొ.జయశంకర్ ఆదర్శప్రాయుడు

వనపర్తి టౌన్: తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై ఉద్యమించిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. ఆదివారం జయశంకర్ జయంతిని పురస్కరించుకొని టీజేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవులు గిరిరాజాచారి, డాక్టర్ నాయకంటి నరసింహశర్మ, విభూది ఈశ్వర్, మండ్ల దేవన్న నాయుడు, గంధం నాగరాజు, నిదర్శన్‌గౌడ్, పరమేశ్వరచారి, నవీన్‌చారి పాల్గొన్నారు.

ఆత్మకూర్: ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, కౌన్సిలర్లు చెన్నయ్య, మండ్లరామకృష్ణ, యాదమ్మ, పోషన్న, నాయకులు గద్దమీది శ్రీనివాసులు, మోసీన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మండల పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, ఎంపీడీఓ కృష్ణయ్య,



కొత్తకోటలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

చెన్నకేశవరెడ్డి, గుంత మల్లేష్, అల్లబాష, జగన్‌మోహన్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌జీ, లక్ష్మణ్‌నాయక్, శ్యామ్, వికాస్, మహేష్ తదితరులు ఉన్నారు.

పాన్‌గల్: ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో ఇన్‌చార్జీ తహసీల్దార్ చక్రపాణి, ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశంలో స్థానిక సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కిష్టాపూర్‌తండా సర్పంచ్ దేవీసింగ్, ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, ఆర్‌ఐ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్లలో..

వీపనగండ్ల మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ కురుమూర్తి, పంచాయితీ అధికారి బద్రీనాథ్, జూనియర్ అసిస్టెంట్ రఘు, శ్రీకాంత్, వీఆర్‌ఏలు మధు, భాస్కర్, సురేష్ పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం, మత్స్య కళాశాలలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, సువర్ణ, పార్వతి, అక్కమ్మ, సుమతి, నాయకులు సత్యనారాయణ, మున్సిప్ మేనేజర్ గణేష్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగాపురంలో..

శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు జానంపేట, నాగసానిపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, పర్వతాలు, ఖయ్యూం, వేణు, బాలరాజు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు

గోపాల్‌పేట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఎంపీపీ సంధ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు భార్గవి, సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక లలితా పబ్లిక్ పాఠశాలలో చిన్నారులు, ప్రిన్సిపాల్ రుక్మేందర్ సమక్షంలో ప్రొ.జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అమరచింత: పట్టణ కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కెట్ చైర్మన్ ఎస్‌ఏ రాజు, బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, అక్కల నరసింహులుగౌడ్, షానవాజ్‌ఖాన్, నాగభూషణంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో..



వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో..



శ్రీరంగాపురంలో..



పెబ్బేరులో..

కార్మికులకు వైద్య పరీక్షలు

అమరచింత: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో లేబర్ కార్డు ఉన్న ప్రతి కార్మికుడికి ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని జిల్లా కోఆర్డినేటర్ తౌఫిక్‌అహ్మద్ తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంతో పాటు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీ, షుగర్, ఈసీజీ వంటి పరీక్షలను నిర్వహించామన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఎస్సీ ఈహెల్త్ కేర్ సిబ్బంది నవీన్ కుమార్, వంశీ, జోసెఫ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన భార్గవి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయాన్ని వాల్మీకి రాష్ట్ర యూత్ అధ్యక్షుడు నరేష్ నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి రూ.2.50 వేల ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. ఎల్‌ఓసీ కాపీని ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

శాఖాహారంపై అవగాహన ర్యాలీ



పెబ్బేరు రూరల్: పట్టణ కేంద్రంలోని మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గురువు బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ రోజూ ధ్యానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, చెడు అలవాట్ల నుంచి విముక్తి పొందేందుకు అనపానసతితో శ్వాస మీద ధ్యాస పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు బస్సా రమేష్, సభ్యులు బీమిశెట్టి శ్రీనివాసులు, సుబ్బయ్య గుప్తా, అల్లగడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే ముఖ్యం

పెబ్బేరు రూరల్: వర్షాకాలంలో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులు రాకుండా ఉంటాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ అన్నారు. ఆదివారం పది గంటల పది నిమిషాల కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో మురుగు నిల్వకుండా చూడాలన్నారు. డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రంగా చేసి ఆయిల్‌బాల్స్, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు పార్వతి, సుమతి, అక్కమ్మ, ఎల్లారెడ్డి,



డ్రెయినేజీలో ఆయిల్ బాల్స్ వేస్తున్న సిబ్బంది

నాయకులు సత్యనారాయణ, మున్సిపల్ మేనేజర్ గణేష్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ యోగేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లునూరును నాగర్‌కర్నూల్‌లో కలపాలి



పంచాయతీ తీర్మానం చూపుతున్న గ్రామస్తులు

గోపాల్‌పేట: రేవల్లి మండలంలో ఉన్న తల్లునూరు గ్రామాన్ని నాగర్‌కర్నూల్ మండలంలో కలపాలని తల్లునూరు గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఆదివారం తల్లునూరు సర్పంచ్ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు సమావేశమయ్యారు. ప్రస్తుతం తమ గ్రామం వనపర్తి జిల్లాలో ఉందని ఏవైనా పనులు చేసుకోవాలంటే 30 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని వాపోయారు. కేవలం 12 కిలోమీటర్ల దూరంలో ఉండే నాగర్‌కర్నూల్ మండలంలో తమ గ్రామాన్ని కలిపితే అన్నింటికీ సౌకర్యంగా ఉంటుందని తీర్మానించారు. ఈ విషయంపై సోమవారం వనపర్తి కలెక్టరేట్‌లో వినతిపత్రం అందిస్తామన్నారు.

ఆయకట్టు రోడ్ల మరమ్మతుకు నిధులు మంజూరు

పెబ్బేరు రూరల్: మండలంలోని గ్రామాల్లో ఆయకట్టు రోడ్ల మరమ్మతుకు అగ్రికల్చర్ మార్కెట్ కమ్యూనిటీ నుంచి రూ. 2.60 కోట్లు మంజూరైనట్లు జెడ్పీటీసీ పద్మ, ఎంపీపీ ఆవుల శైలజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని సూగూర్ నుంచి జానంపేట 3.47 కిలోమీటర్ల రోడ్డుకు రూ. 34 లక్షలు, రాంపూర్ నుంచి క్రిష్టారెడ్డి భూమి వరకు 3 కిలోమీటర్లు రూ. 40 లక్షలు, వై శాఖాపూర్ నుంచి ఖతాల్ సాబ్ దర్గా వరకు 2 కిలోమీటర్లకు రూ.19 లక్షలు, కంచిరావుపల్లిలో విశ్వేశ్వర్‌రెడ్డి భూమి నుంచి గొల్ల చిన్నబాలయ్య భూమి వరకు 2 కిలోమీటర్లకు రూ. 16 లక్షలు, యాపర్లలో పుష్కర ఘాట్ నుంచి భాస్కర్‌రెడ్డి భూమి వరకు 1.50 కిలోమీటర్లకు రూ. 12 లక్షలు, యాపర్ల నుంచి వెలగొండ (వయా) చిన్న గుమ్మడం, తండా వరకు 2 కిలోమీటర్లకు రూ. 25 లక్షలు మంజూరు చేశారని తెలిపారు.

శ్రీరంగాపురం మండలంలో..

వివిధ గ్రామాల్లో ఆయకట్టు రోడ్లకు నిధులు మంజూరు అయ్యాయని ఎంపీపీ గాయత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలతో కలిసి ఆదివారం వారి నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధుల నుంచి రూ.1.14కోట్లతో జానంపేట, కంభాళాపురం, శేరుపల్లి, తాటిపాముల, నాగరాల గ్రామాలకు ఆయకట్టు రోడ్లకు మరమ్మతు చేపడతామన్నారు. గ్రామాలకు నిధులు మంజూరు చేయించిన వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు పార్వతమ్మ, నాగమణి, సర్పంచ్‌లు సత్యనారాయణయాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, నిర్మల, సునీత, పృథ్వీరాజు, వెంకటస్వామి, గౌడ్ నాయక్, పర్వతాలు, వెంకటయ్య, మహేష్‌గౌడ్, కురుమయ్య, ఖయ్యూం, సంపత్, అంజి ఉన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అపలేరు

పాన్‌గల్: అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యుడు కుమార్ అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ఆదివారం మండల ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారన్నారు. ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే విద్యార్థి లోకం సహించబోదని హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై తిరుగుబాటు చేయక తప్పదని స్పష్టం చేశారు. అరెస్టయిన వారిలో ఎస్‌ఎఫ్‌ఐ మండల నాయకులు శివ, మహేష్, ఈశ్వర్, రమేష్, వెంకటేష్, మల్లేష్ ఉన్నారు.

వీపనగండ్లలో..

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను



పాన్‌గల్ స్టేషన్‌లో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ పిలుపు మేరకు ఆదివారం వీపనగండ్ల నుంచి చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తున్న విద్యార్థులను స్థానిక పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను అదుపులోకి తీసుకున్నట్లు ఏఎస్‌ఐ చంద్రారెడ్డి తెలిపారు.

విద్యార్థులకు పండ్ల పంపిణీ

పెబ్బేరు రూరల్: ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్సీ(బాలికల) హాస్టల్, పీర్లగుట్టలో 190 మంది విద్యార్థులకు బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధి, యువజన నాయకుడు వజ్రాల రమేష్ అరటి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ విద్యావతి, ప్రీతి, శిరీష, అనిత, కృష్ణవేణి, అలివేల పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం



ఆత్మకూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని జిల్లా కార్యదర్శి రహ్మతుల్లా, ఉపాధ్యక్షుడు గంగాధర్ అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో ఎన్నికల కోఆర్డినేషన్ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్‌చార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్‌చౌదరి, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ విధివిధానాలను వివరించారన్నారు. ఆత్మకూర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా పండుగల సందర్భంగా జెండా కట్టలకు రంగులద్ది ముస్తాబు చేశారు. బీఆర్‌ఎస్ మోసపూరిత వాగ్దానాలు, బీజేపీ మతతత్వ పాలనతో ప్రజలు విసుగెత్తి పోయారని, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



పెబ్బేరు రూరల్: పట్టణ కేంద్రంలో అనారోగ్యంతో మృతిచెందిన వారి కుటుంబాలకు ఆదివారం బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆర్థికసాయం అందజేశారు. అనారోగ్యంతో మృతి చెందిన 12వ వార్డులో మధుగని గట్టయ్యకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞారెడ్డి రూ. 5వేలు, 6వ వార్డులో తెలుగు రిక్షా రాజుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకుడు మేఘారెడ్డి రూ.5వేలు ఇవ్వడంతో నాయకుల వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాములు, సర్వేష్, రాములు, బీజేపీ నాయకులు గోనేల సహదేవుడు, రామకృష్ణ, చింతకాయల శివ, దిలీప్ కుమార్‌రెడ్డి, మహేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరికలు

వనపర్తి: బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వాల్మీకి బోయల ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ చేరికల కమిటీ కదిరెపాడు కృష్ణయ్య సమక్షంలో పెద్దమారు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కె సుధాకర్ ఆధ్వర్యంలో 20 మంది యువకులు బీఎస్పీలో చేరారు. వీరిలో లక్ష్మయ్య, పుల్లయ్య, ప్రవీణ్, చిరంజీవి, కుర్మయ్య, పరమేశ్, కృష్ణయ్య, వంశీ, సురేష్, రాకేష్, రాములు, రాంబాబు, శివ, భరత్, వేణు, విష్ణు, చంద్రమౌళి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

జ్యోతిరావుపూలే దీర్ఘకావ్యం ఆవిష్కరణ

కొత్తకోట రూరల్: బహుజనుల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాటం చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని కుమ్మరి సంఘం నాయకులు బాలస్వామి అన్నారు. పెద్దమందడి మండలంలోని బలిజపల్లిలో ఆదివారం 'బహుజన బావులా' మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే గ్రంథాల ఆవిష్కరణ పల్లెలోని వివిధ వృత్తుల వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి చేస్తున్న వృత్తులు నేటి సామ్రాజ్యవాద కాలంలో అంతరించిపోయి కొత్త పోకడలకు దారి తీస్తున్నాయని, బహుజనల విద్య కోసం బడులు స్థాపించి, సామాజిక దురాచారాలపై ఎన్నో పోరాటాలు చేసిన మహనీయులు జ్యోతిరావుపూలే అని కొనియాడారు. అంటరానితనం కుల నిర్మూలనతో పాటు మహిళా వికాసానికి అవిశ్రాంత పోరాటం చేసిన మార్గదర్శి అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జయంతి, సాహితి వేత్తలు వీరయ్య, బైరోజు చంద్రశేఖర్, మహన్, లక్ష్మయ్య, తిరుమలేష్, చంద్రశేఖర్, బక్కయ్య, సత్యశీలారెడ్డి, రాంరెడ్డి ఉన్నారు.



పుస్తకం ఆవిష్కరిస్తున్న సాహితివేత్తలు

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కొత్తకోట రూరల్: మండలంలోని కనిమెట్ట గ్రామానికి అనుబంధ గ్రామమైన పాత జంగమాయపల్లి, వడ్డెవాటకు అనుబంధ తండా అయిన వడ్డెవాటతండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఆదివారం సంబరాలు జరుపుతూ బాణాసంచా కాల్చుతూ స్వీట్లు పెంచిపెట్టారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, సర్పంచ్ రాణి, నాయకులు చెన్నకేశవరెడ్డి, గుంత మల్లేష్, పరమేష్, జగన్‌మోహన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గోపాల్‌పేట: గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చే వరకు వారికి అండగా నిలుస్తామని బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన రేవల్లి మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు బీమా వర్తింపజేయాని, ప్రమాదంలో మరణిస్తే రూ.పది లక్షల ఆర్థికసాయం చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 19 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి చట్టపరంగా అందించాల్సిన బెనిఫిట్స్ అందించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు మిద్దె మహేష్, మధు, మండల అధ్యక్షుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న బీఎస్పీ నాయకులు

ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి

గోపాల్‌పేట: ప్రజా గాయకుడు గద్దర్‌కు మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం దగ్గర ఆదివారం రాత్రి కాంగ్రెస్‌పార్టీ నాయకులు కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ప్రజల తరుపున కొట్లాడే నాయకుడిని తెలంగాణ కోల్పోయిందన్నారు. ఆయన పాడిన పాటలు ప్రజల మదిలో ఎప్పటికీ నిలిచిపోయాని తెలిపారు. కార్యక్రమంలో సత్యశిలారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



బీజేపీకి అవకాశం ఇవ్వండి

పాన్‌గల్: కొల్లాపూర్‌ను అభివృద్ధి చేయడానికి బీజేపీకి అవకాశం కల్పించి ఎల్లేని సుధాకర్‌రావును గెలిపించాలని నియోజకవర్గ బీజేపీ కోకన్వీనర్ అన్వేష్ కోరారు. ఇంటింటికీ బీజేపీ అనే నినాదంతో ఆదివారం మండలంలోని దొండాయిపల్లిలో పర్యటించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో సోమశిల–సిద్దేశ్వరం బ్రిడ్జి, జాతీయ రహదారిని సుధాకర్‌రావు మంజూరు చేయించారని, నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో కొనసాగాలంటే బీజేపీని ఆదరించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాగరాజునాయుడు, జగన్‌గుప్తా, మధుసూదన్ యాదవ్, వెంకటేష్, క్రాంతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని కంభాళాపురం గ్రామానికి వివిధ పార్టీలకు చెందిన 30 మంది ఆదివారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చిన్నారెడ్డి, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, మండల అధ్యక్షుడు రాములు యాదవ్, అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

